https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 01 | సంచిక - 301 | తెలంగాణ | బుధవారం | తేదీ: 16.04.2024 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 6 | వెల రూ.3

## ఒకే మార్కులు రావడం సహజం: టీజీపీఎస్సీ




హైదరాబాద్, ఏప్రిల్ 15

గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలపై ఆరోపణల నేపథ్యంలో టీజీపీఎస్సీ స్పందించింది. పరీక్షల్లో ఒకే మార్కులు రావడం సహజమని టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెయిన్స్ జవాబుపత్రాలను వర్సిటీల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఫ్యాకల్టీతో మూల్యాంకనం చేయించినట్టు పునరుద్ఘాటించారు. కోఠి మహిళా కాలేజీ అభ్యర్థన మేరకు మహిళా అభ్యర్థులకు మాత్రమే పరీక్ష కేంద్రం కేటాయించామని తెలిపారు. మొత్తం అభ్యర్థుల్లో 25 శాతం 18, 19 నంబర్లు గల కేంద్రాల్లో పరీక్షలకు హాజరయ్యారని, ఎంపికలోనూ ఎక్కువ నిష్పత్తి వారే ఉన్నట్టు పేర్కొన్నారు. ప్రిలిమ్స్ హాల్‌టికెట్లలో జిల్లా కోడ్, సెంటర్ కోడ్ ఉండటంతోనే మెయిన్స్ పరీక్షలకు వేరే హాల్‌టికెట్ ఇచ్చినట్టు పేర్కొన్నారు.

## పార్టీ గీత దాటితే

# ఊరుకునేది లేదు

- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్, సిద్దిపేట టైమ్స్ ప్రతినిధి:

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు

మిగతా 2లో



## నేషనల్ హెరాల్డ్ కేసులో

# ఇడి ఛార్జ్‌షీట్

- ఛార్జ్‌షృటులో సోనియా, రాహుల్ పేర్లు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది.

2లో..



## సిఎం రేవంత్ కేసుపై హైకోర్టు విచారణ

హైదరాబాద్,ఏప్రిల్15

గతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. గోపన్‌పల్లిలోని భూ వివాదంలో ఓ వ్యక్తి ఫిర్యాదుతో.. 2016లో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదైంది. ప్రస్తుతం ఆ కేసు రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.



## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

- మే 2న రానున్న ప్రధాని మోడీ
- మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే
- కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్15, సిద్దిపేట టైమ్స్ ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.. అయితే, గతంలో

మిగతా 2లో


- ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్15

సిద్దిపేట టైమ్స్ ప్రతినిధి:

దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలలని ఆయన సూచించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు

మిగతా 2లో




## ఢిల్లీ కాలుష్యానికి

# చెక్ పెట్టాల్సిందే

## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



2

## హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

200 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేత



2



## ప్రజలకు వాతావరణశాఖ

# తీపి కబురు

ఈ యేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి

వివరాలు 2 లో..

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

మొదటిపేజీ తరువాయి

ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷-లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది. దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

కామారెడ్డి,ఏప్రిల్15

ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

న్యూయార్క్,ఏప్రిల్15

అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి సుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదన్న కారణంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్‌హౌజ్ పంపింది. క్యాంపస్‌లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ- పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల పక్రియలో మార్పులు చేయాలని వైట్‌హౌజ్ కోరింది. కానీ ట్రంప్ సర్కారు చేసిన అభ్యర్థనను హార్వర్డ్ యూనివర్సిటీ- తిరస్కరించింది. తమపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని హార్వర్డ్ వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విధానాలను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు చేసిన సూచనను వ్యతిరేకించిన తొలి వర్సిటీగా హార్వర్డ్ నిలిచింది. యూద విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ప్రఖ్యాత యూనివర్సిటీలన్నీ విఫలం అవుతున్నాయని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. గాజా యుద్ధం , ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం వంటి అంశాల నేపథ్యంలో అమెరికాలోని వర్సిటీల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం చేసిన డిమాండ్లకు తలొగ్గడం లేదని హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలన్ గార్బర్ ఓ లేఖలో తెలిపారు. డిమాండ్ల అంగీకరించకుంటే ఆర్థిక సాయం అందదని ప్రభుత్వం హెచ్చరించిందని ఆయన చెప్పారు.

# ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

## కీలక ఖనిజాల ఎగుమతులు నిలిపివేత

## టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాలకు ముడిసుకు దెబ్బ

వాషింగ్టన్,ఏప్రిల్15

: అమెరికా- చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో చైనా కూడా ట్రంప్ తీరుకు ఘాటుగా సమాధానం ఇస్తోంది. ఈక్రమంలో అమెరికాకు అవసరమైన పలు వస్తువులపై నిషేధం విధించి, ఎగుమతలను నిలిపివేసింది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది.

ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయం వల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు- ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, -టె-స్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

న్యూఢిల్లీ,ఏప్రిల్15

'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 25న దిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.

మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ

మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ. 661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. తాజాగా దిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది.

నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయన.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లతో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై ఆ పార్టీ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ స్పందించారు. ప్రతీకారంతో, విపక్ష నేతలను ఉచ్చులో పడేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కానీ, ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ భయపడదన్నారు.

# ప్రజలకు వాతావరణశాఖ తీపి కబురు

## ఈ యేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్15

దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది. నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతున్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు

ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ-ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్ప కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు.. అంతేకాదు.. ఎన్నిసార్లు చెప్పినా మంత్రుల తీరిలో మార్పు రావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.. వ్యక్తిగత

కార్యదర్శులు, వోఎస్‌డీలు చేస్తున్న తప్పులు ప్రభుత్వంపై పడుతున్నాయి.. వాటిని సరిదిద్దుకోవాలని హెచ్చరించారు సీఎం చంద్రబాబు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

- బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ
- నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిది
- 18 వ వార్డు ఇంఛార్జి శ్రీరామ్ సరస్వతి- నరేందర్



**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక ప్రతినిధి**
ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు ఒక వరం లాంటిది అని 18 వ వార్డు ఇంచార్జ్, కాంటెస్ట్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, శ్రీరామ్ సరస్వతి - నరేందర్ అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన బాదితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సీఎం సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు ఒక వరం లాంటిది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులమత బేధ తారతమ్యం లేకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందించే దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీలను నెరవేర్చిన ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే కేవలం అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు గుర్తు చేశారు. సబ్బండ వర్గాలకు సముచిత న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఎవరైనా బాధితులు ఉంటే నేరుగా దుబ్బాక కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో సంప్రదించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట ఎస్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్ , పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ , జిల్లా కిసాన్ సెల్ నాయకులు మల్లు గారి రామచంద్రారెడ్డి,14 వ వార్డు ఇంఛార్జి తునికి సురేష్ ,20వ వార్డు ఇంచార్జి ఐరెని సాయి తేజ గౌడ్ ,నాయకులు గోపి ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం


- దళారులను నమ్మి మోసపోవద్దని సూచన
- సన్నాలకు అదనంగా రైతులకు రూ. 500 అందిస్తున్నాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్



**సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి**
రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, రైతులంతా ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని పోతారెడ్డి పేట గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 /- ప్రకటించడంతో పాటు సన్నరకం వరి ధాన్యానికి అదనంగా రూ. 500 అందిస్తుందన్నారు సన్న రకం దాన్యానికి క్వింటాల్ 2820రూపాయలు చెల్లిస్తుంది. గత పాలకులు సన్న రకం ధాన్యం వేస్తే ఎండవేడిమికి నూకలు అవుతాయని, వరిస్తే ఉరే మిగులుతుందన్నా వాఖ్యలను గుర్తు చేశారు. ధనికులతో సమానంగా పేద ప్రజలు సన్న బియ్యం తినాలానే ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ సన్న రకంగా వరి సాగుకు రైతుల్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు.బీ ఆర్ ఎస్ పాలనలో కోటి ఎకరాల మాగాని అని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం అధికారం కోల్పోయాక కాళేశ్వరం కూలిపోయింది, మెడిగడ్డ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు.తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక దేశంలో రికార్డ్ స్థాయిలు (153)ఒకలక్ష 53 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినదాంట్లో 24 లక్షల మెట్రిక్ టన్నులు సన్నధాన్యం ఉందన్నారు.25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో 21 వేలకోట్ల రూపాయలను రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు.ఫైలెట్ ప్రాజెక్ట్ ద్వారా పోత రెడ్డి పేట గ్రామానికి 2కోట్ల 4 లక్షల 25 వేల 15 రూపాయల రైతు బంధును ప్రభుత్వం ప్రజలకు అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవాలయం డైరెక్టర్ ప్రభాకర్ చారి నాయకులు బ్యాగారి నవీన్,మాదుగాని వెంకట్ మహిపాల్ యాదవ్ బోహిని పరుశరాములుకిశోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం..

## నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపు విజయవంతం..




**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట ప్రతినిధి**
గ్రామీణ ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని నిజాంపేట సబ్ ఇన్స్పెక్టర్ బండి రాజేష్ కొనియాడారు.
మంగళవారం నాడు నిజాంపేట మండల కేంద్రంలో తుప్రాన్ వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.. నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపును నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మళ్లీ నిజాంపేట మండలంలో కొనసాగిస్తే తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా నిజాంపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఉమేష్ రఘు ప్రసాద్, సాయి సురమి, అభినవ్, చంద్రశేఖర్, అరుణ్ కాంత్ రెడ్డి, ప్రణీత, శ్రీ చరిత్ర శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమ్యశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి. జి . శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, దామోదర్ రావు, లక్ష్మణ్ యాదవ్ , వంగరీ కైలాస్ ,తోట శ్రీనివాస్, మాధవరెడ్డి, తిరుపతి, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిపల్లి అమర సేవా రెడ్డి, పంజ మహేందర్, సుధాకర్ తో పాటుగా నరేందర్ , వినయ్ గౌడు, తిరుపతి, మహేష్, తమ్ములి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# బైక్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు వ్యక్తి మృతి



**సిద్దిపేట టైమ్స్ శివంపేట్**
శివంపేట మండలం దొంతి గ్రామ శివారులో జీవన్ దివ్య గార్డెన్ వద్ద రోడ్డు ప్రమాదం. బైకును ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన శీతాల వెంకటేష్ (40) భార్య సుమలతతో కలిసి తూప్రాన్ వెళుతుండగా దొంతి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు భార్య సుమలత స్వల్ప గాయాలతో బయటపడింది.

# 27 నాటి బహిరంగ సభను జయప్రదం చేయాలి



**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**
ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో చేపట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, మంగోలు చంటి లు అన్నారు. పట్టణ కేంద్రంలో చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ హామీల అమలులో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గరలో ఉందని అన్నారు. ఈ నెల 27న జరిగే బహిరంగ సభను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరగోని తిరుపతి గౌడ్, తాడెం రంజిత కృష్ణమూర్తి, శివ గారి అంజయ్య, మంచాల కొండయ్య, యారవ ఆరోగ్య రెడ్డి, ఎర్రోళ్ల రామచంద్రం, రాచకొండ శ్రీను, చింతల పరుశరాములు, మహేందర్ గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా, యాట బిక్షపతి, కూరపాటి మధు, మానస గౌడ్, పాక బాలయ్య, బండి సుదర్శన్ గౌడ్, బుడిగే శ్రీను గౌడ్, ఔషర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సన్మానించిన దళిత సంఘాల నాయకులు




**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట ప్రతినిధి**
నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్, ను నిజాంపేట మండల దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్,జనగామ స్వామి, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం

సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట ప్రతినిధి



నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## రైతులు వడ్ల దళారులకు అమ్మి మోసపోవద్దు:

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సిద్దిపేట టైమ్స్, సంగారెడ్డి ప్రతినిధి:



రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వీలుగా మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మాలా జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. సన్న రకం వరి పండించిన రైతులకు 500 బోనసిస్తున్నామని రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రం లో గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సి డిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్ విట్టల్ రెడ్డి, శేఖర్, టిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్ద గొల్ల అంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన్న, పెద్దాపూర్ తాజా మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య జ్ఞాపకార్థంగా నిజాంపూర్ (కె) పాఠశాలలో మొక్కను నాటిన విద్యార్థులు.

సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:



ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థంగా నిజాంపూర్(కె)ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీనా,తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు నవనీత,సునీత మరియు విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో మంగళవారం ఒక మొక్కను నాటారు. ఆ మొక్కకు వనజీవి రామయ్య అని పేరు పెట్టారు.

అంతకుముందు రామయ్య చిత్ర పటానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణకు చెందిన వనజీవి రామయ్య తన జీవితంలో కోటి మొక్కలు నాటి చరిత్ర సృష్టించారని,పచ్చదనం యొక్క ప్రాధాన్యతను తెలియజేశారని అన్నారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించిందని విద్యార్థులకు తెలియజేశారు. వనజీవి రామయ్యకు మొక్కలు నాటడంలో అతని భార్య జానమ్మ పూర్తి సహాయ సహకారాలు అందించిందని తెలియజేశారు. వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటి,వాటిని పెంచాలని తద్వారా పచ్చని ప్రకృతిని పెంచాలని కోరారు. మీ కుటుంబంలో ఉన్న మీ కుటుంబ సభ్యుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని విద్యార్థులను కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాబోయే వర్షాకాలంలో ఇంటికి కనీసం ఒక మొక్కను నాటాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీనా, ప్రధానోపాధ్యాయలు రామకృష్ణ ,ఉపాధ్యాయులు నవనీత, సునీత,తల్లిదండ్రులు రమేష్,నాగరాజు,మల్లేశం సుగుణమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### మండల పార్టీ అధ్యక్షులు దేవుడు లావణ్య నరసింహారెడ్డి

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:





ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు దేవుడు లావణ్య నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల అధ్యక్షురాలు దేవిడి లావణ్య నరసింహారెడ్డి గారి చేతుల మీదుగా దీపాయంపల్లి గ్రామానికి చెందిన నారెడ్డి యాదవ రెడ్డి 23500,చిక్కుడు బాల్ రాజయ్య 55500,ఉప్పరపల్లి కల్వకుంట్ల పరశు రాములు10500, ఇంద్రుపియాల్ గడ్డమీది లత 33000 రూపాయల చెక్కులు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేటర్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్నవారు. నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి వరంల వర్తిస్తుందని వారు తెలియజేశారు. ఎవరికైనా హాస్పిటల్ బిల్స్ ఉంటే తమకు ఇవ్వాలని తెలియజేశారు. వారికి సీఎం సహాయనిది ద్వారా లబ్ధిదారులు దరఖాస్తు చేసినవారికి చెక్కు రూపంలో వారికి సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్ ,శక్తి కేంద్ర ఇంచార్జ్ చిక్కుడు స్వామి, నాయకులు భీమ్ రెడ్డి, దేవగారి సత్తయ్య, చిక్కుడు ప్రకాష్ ,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి





**- తాగునీటి సరఫరా,, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పురోగతిపై అధికారులతో సమీక్షించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ జిల్లా ప్రతినిధి

తాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వేసవిలో త్రాగునీటి సరఫరా, ,ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక , నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్రాగునీరు ఇబ్బందులు తొలగించి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని . ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు త్రాగునీరు సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి

**- జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



సిద్దిపేట్ టైమ్స్ మెదక్ జిల్లా ప్రతినిధి

కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్డీవోలు,తాసిల్దార్లు, సివిల్ సప్లై అధికారులతో భూ భారతి చట్టం, ధభూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరు పై అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభూ భారతి లో.. హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూఫ్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి నిరసన సెగ





సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్,

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి నిరసన చేగ తగిలింది. కాంగ్రెస్ సర్కార్ ను పడగొట్టాలని బిల్డర్లు, వ్యాపారవేత్తలు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం పై తొగుట మండలలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకొని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ నాయకులు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే పై ప్రభాకర్ రెడ్డి పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పడాల రాములు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యాఖ్యల పై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తక్షణమే అరెస్టు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల ఓట్లతోగెలవాలి తప్ప డబ్బులతో ప్రభుత్వాన్ని కూల్చే దిశగా వ్యాపార వేత్తలతో కుమ్మక్కై డబ్బులతో ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య,మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీసెల్ అధ్యక్షుడు బండారు లాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంపల్లి వినోద్, భద్రయ్య,పంజా రమేష్, కిష్టారెడ్డి, దుర్గ ప్రసాద్, రాంబాబు, యాదగిరి, లింగం,శ్రీనివాస గౌడ్ తదితరులున్నారు.



## కొనుగోలు కేంద్ర్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- అన్నదాతలు దళాలను నమ్మి మోసపోవద్దు**

**- కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర**

**- రైతు వాహనాలు పెట్టుకుంటే కిరాయి చెల్లిస్తాం**

**- ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ**

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటలక్ష్మిమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాలలో ఏపిఎం యాదగిరి, తాసిల్దార్ చంద్రశేఖర్ రావు పలువులు కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అన్నదాతలు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. రైతులు ఆర్ కాలం కష్టం చేసి వచ్చే పంటను దళారుల చేత పెడితే రైతులను నట్టేట ముంచుకున్నారని వారు తెలియజేశారు .రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రాల్లోనే విశ్రయించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మొదటి రకానికి 23 20, రెండవ రకానికి 2300 నిర్ణయించిన ధరలకు విక్రయించుకోవాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని కళ్ళల్లోనే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని విక్రయించే ముందు తమ పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్సను కొనుగోలు కేంద్ర దారులకు ఇవ్వాలని తెలియజేశారు. ధాన్యం విక్రయించిన తర్వాత 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయిపోయాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గఫూర్ కాద్రి, వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి సంతోష్ కుమార్ మాజీ సర్పంచ్ అయ్యగారి నర్సింలు సిసి సునీత ఏఈఓ సంతోష్ పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ అనిత మహేందర్ శ్యామల లత తోపాటు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి...

### పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తేదీన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు... సదాశివపేట పట్టణ బిఅర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు... కేసీఆర్ బహిరంగ సభ సమయ సందర్భాన్ని ఎమ్మెల్యే వివరించారు... వార్డు నుంచి కుల సంఘాల నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు.. బహిరంగ సభకు ఒక రోజు ముందు ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ చేసుకోవాలి... కేసీఆర్ బహిరంగ సమావేశంలో దేశ రాజకీయంలో చర్చ జరుగుతుంది... అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది...ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బి అర్ ఎస్ సిద్ధంగా ఉంది బి ఆర్ ఎస్ ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.

# దుబ్బాక మతిమరపు ఎమ్మెల్యేపై రాజ ద్రోహం కేసు పెట్టాలి





**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దుబ్బాక నియోజకవర్గానికి నిధులు మంజూరు అయ్యాయని చెప్పింది ప్రభాకర్ రెడ్డి కాదా**

**- ఎమ్మెల్యే వ్యాఖ్యలకు నిరసనగా తొగుట మండల కేంద్రంలో కొత్త ప్రభాకర్ రెడ్డి దిష్ట్ బొమ్మ దగ్ధం**

**- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**సిద్దిపేట్ టైమ్స్ , దుబ్బాక/ తొగుట ప్రతినిధి**
కార్పొరేట్ శక్తులతో కాంగ్రెస్ ప్రభుత్వం ను పడగొడుతామన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై రాజ ద్రోహం కింద కేసు నమోదు చేయాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా తొగుట మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తొగుట పోలీస్ స్టేషన్ లో ఎస్సై రవికాంత్ రావు కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పైన పిర్యాదు చేసి అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సిగ్గుచేటని, ప్రజల ఓట్లతోనే గెలవాలి తప్ప డబ్బులతో ప్రభుత్వాన్ని కూల్చే దిశగా ఎమ్మెల్యేల వ్యాపారవేత్తలకు తొత్తుగా మారి డబ్బులతో ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తా అనుకోవడం ఆయన నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల ఓట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఆ ప్రభుత్వాన్ని డబ్బు లతో ఎమ్మెల్యేలను కొని పడగొడతాననడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. గత వారం దుబ్బాక లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక నియోజకవర్గంలో పది సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబ్బాకకు నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధికి బాటలు వేస్తున్నాడని మాట్లాడింది మీరు కాదా అని ప్రశ్నించారు. అంతలోనే ప్రభుత్వాన్ని కూలుస్తామనడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీలు గాంధారి లత నరేందర్ రెడ్డి, గంట రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు పాగాల కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, సోలిపేట ప్రసాద్, విజయ్ పాల్ రెడ్డి, పంది రాజు, నిరంజన్ రెడ్డి, సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, ఓలపు నారాయణ, భారత్, జీడిపల్లి స్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సాజిద్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## రాజ్యాంగ విలువలు తీస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి


**- మద్దిమరపు ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి**

**- ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**

**- అహంకార మాటలు మాట్లాడిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి రవి**

**సిద్దిపేట టైమ్స్ దుబ్బాక ప్రతినిదీ**
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యేకు గుణపాఠం తప్పదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి రవి అన్నారు. తొగుట మండల టిఆర్ఎస్ సన్నాక సమావేశంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల పట్ల మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏసు రెడ్డి తో కలిసి దుబ్బాక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాబలంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి దుబ్బాక నియోజకవర్గానికి తమ పార్టీ చేసింది ఏమీ లేదని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబ్బాక ప్రాంతానికి నిధులను కేటాయించడం అర్చించేదగ్గ విషయమని ఇటీవల మాట్లాడిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నేడు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం తన అవివేకానికి నిదర్శనమన్నారు.ఎమ్మెల్యే తన రాజకీయ ఉనికి కాపాడుకోవడం కోసం పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఇకపై కాంగ్రెస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి పైన అసత్య ప్రచారాలు చేస్తే దుబ్బాక నియోజకవర్గం లో ఎమ్మెల్యేను అడ్డుకుంటామని ఇకనైనా తన వైఖరి మార్చుకొని అభివృద్ధి పైన దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలో కూడవెల్లి రామలింగేశ్వర ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, కిసాన్ సేల్ నాయకులు మల్లుగారి రామచంద్ర రెడ్డి, నాయకులు జనార్ధన్ రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, అకుల భారత్, చెక్కపల్లి పద్మయ్య, ఐరేని సాయి తేజ గౌడ్, కర్ణంపల్లి రమేష్ గౌడ్, దుబ్బాక పర్షరాములు తదితరులున్నారు



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులు..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, ఏప్రిల్ 15**
హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి వివిధ జిల్లాలలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులలో బేస్ మెంట్ లెవెల్ పూర్తి చేసిన లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. సిద్దిపేట జిల్లా నుండి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన లబ్ధిదారులలో ఎంపికైన వారు. కోహెడ మండలం పోరెడ్డి పల్లి గ్రామం దబ్బెట రాజవ్వ, సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామం గోపగాని లచ్చవ్వ వీరిరువురికి ముఖ్యమంత్రి లక్ష రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ కి సీఎం అందించిన చెక్కులు చూపిస్తూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులు స్వీకరించారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..సీఎం గారి చేతుల మీదుగా చెక్కులు స్వీకరించిన ఇద్దరు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు పతకం మొదలైన తర్వాత 2667 ఇండ్ల మంజూరు, 606 ఇందిర ఇండ్లు ముగ్గు పోసారని , 156 బేస్ మెంట్ లెవెల్ పూర్తయ్యాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ఆయా మండల ఎంపీడీవోలు పంచాయతీరాజ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

**బీసీల సమస్యల సాధన కోసం...**

## సిద్దేశ్వర పటేల్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు ప్రతి తెలంగాణ బిడ్డ అండగా నిలవాలి

**బీసీ ఆజాది జేఏసీ చైర్మన్ బోయ రాములు, సామాజిక తెలంగాణ ఉద్యమ నాయకులు మోహన్ రెడ్డి**



**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, ఏప్రిల్ 15:**
దేశవ్యాప్తంగా కులగనన చేయాలని, తెలంగాణ లో బీసీ లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముద్దుబిడ్డ బత్తుల సిద్దేశ్వర పటేల్ ఢిల్లీలో చేస్తున్న ఆమరణ దీక్షకు... ప్రతి తెలంగాణ బిడ్డ అండగా నిలవాలని బీసీ ఆజాది జేఏసీ చైర్మన్ బోయ రాములు, సామాజిక తెలంగాణ ఉద్యమ నాయకులు మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్ అన్నారు. బీసీల సమస్యల సాధన కోసం సిద్దేశ్వర పటేల్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష ను భగ్నం చేయడానికి పోలీసులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. బీసీ, మైనారిటీ, దళిత, బహుజ నులకు కోసం ఆయన చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిద్దిపేటలో సంఘీభావ సమావేశం నిర్వహించ తలపెట్టామని తెలిపారు. ఈ మేరకు కార్యక్రమం కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి బీసీ ఆజాతి జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. తద్వారా బీసీ సమాజం దేశంలో సరైన భాగస్వామ్యాన్ని పొందుతుందన్నారు. కాగా బత్తుల సిద్దేశ్వర పటేల్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా బిసి ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశం తేదీ, స్థల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈ సంఘీభావ సభలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దబ్బెట శ్రీనివాస్, బిసి ఆజాది జేఏసీ నాయకులు సత్యనారాయణ, వేణు, చంద్రం పలువురు పాల్గొన్నారు.

## గుండెపోటుతో స్వీట్ హౌస్ వ్యాపారి మృతి..!

**సిద్దిపేట టైమ్స్, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**
జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ స్వీట్ హౌస్ వ్యాపారి అశోక్(42) సోమవారం అర్థరాత్రి గుండెపోటు కారణంగా మరణించాడు.అశోక్ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో స్వీట్ హౌస్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు.రాజస్థాన్ నుండి వలస వచ్చిన అతను వ్యాపారంలో మంచి పేరు సంపాదించి సిరిసిల్లలోనే తన కుటుంబంతో స్థిరపడిపోయాడు.అయితే గత కొన్ని రోజులుగా పట్టణానికి చెందిన కామారెడ్డి జిల్లాలో మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న ఇంతియాజ్, అశోక్ కు మధ్య ఓ కారు విషయంలో గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.ప్రిన్సిపల్ ఇంతియాజ్ కు సంబంధించిన కారును అశోక్ తీసుకెళ్లాడని,ఆ కారు గంజాయి రవాణాలో కర్ణాటక పోలీసులకు చిక్కినట్లు ఆరోపణలున్నాయి. కారు సీజ్ అవ్వడంతో ప్రిన్సిపల్ ఇంతియాజ్ తనకు కొత్త కారు కొనియాల్సిందిగా అశోక్ పై ఒత్తిడి తీసుకొచ్చినట్లు, వారిరువురి మధ్యన తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.

**బీఆర్ఎస్ కార్యకర్త సా మిల్లులో పంచాయితీ...**

సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ కార్యకర్త సా మిల్లులో ప్రిన్సిపల్ ఇంతియాజ్,అశోక్ మధ్యన పంచాయితీ జరిగినట్లు తెలుస్తుంది. ఇద్దరి తరపున పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్దమనుషులుగా వ్యవహరించినట్లు సమాచారం.వారి సమక్షంలో ఇరువురి మధ్యన గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఆ పంచాయితీ అనంతరం ఇంటికి వెళ్లిన అశోక్ కు చాతిలో నొప్పి రావడంతో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కుటుంబ సభ్యులు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.కాగా,మంగళవారం ఉదయం అశోక్ మరణ వార్త జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.సా మిల్లులో జరిగిన పంచాయితీ అనంతరం ఇంటికి వెళ్లిన అశోక్ కు గుండెపోటు రావడంతో అసలు ఆ పంచాయితీలో ఏం జరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అతను అంతలా ఆందోళన చెందడానికి కారణాలు ఏమై ఉంటాయన్న చర్చ సాగుతోంది.

## బాల బాలికలకు 40 రోజుల క్రీడల శిక్షణ శిబిరం,,,,

**- ప్రావీణ్యం గల శిక్షకుల చేత ప్రత్యేక శిక్షణ,,,,**

**- విలువిద్య వాలీబాల్ ఫుట్బాల్ సెటిల్ బ్యాట్మెంటలలో శిక్షణ,,,,**

**- తల్లిదండ్రులు సంరక్షకులు క్రీడాశక్తిగల విద్యార్థులను పంపించగలరు**



**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట ప్రతినిధి**
రామాయంపేట పట్టణంలోని యువజ్యోతి స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవులలో విద్యార్థులకు బాలబాలికలకు క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభించబడుతున్నదని కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ప్రత్యేక శిక్షణ కేంద్రం లలో వివిధ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు ముఖ్యంగా చదువుతో పాటు క్రీడలు ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నాయన్నారు రామాయంపేట పట్టణంలో గత 40 సంవత్సరాలుగా స్పోర్ట్స్ క్లబ్ స్థాపించి అనేకమందికి క్రీడలలో శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో పంపించడం జరిగిందన్నారు ఢిల్లీ తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా యువజ్యోతి క్రీడాకారులు ప్రతిభ చూపడమే కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్నారన్నారు ప్రతి సంవత్సరం కూడా వేసవి శిబిరం స్పోర్ట్స్ అథారిటీ నుండి ప్రాక్టీస్ చేయించడం జరుగుతుందన్నారు ఈ సంవత్సరం వాలీబాల్ ఫుట్బాల్ సెటిల్ బ్యాట్మెంటన్ ఆర్చరీ విలువిద్య క్రీడలలో శిక్షకుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించబడుతుందని తెలిపారు ఆసక్తి గల తల్లిదండ్రులు సంరక్షకులు దరఖాస్తులు చేసుకొని స్పోర్ట్స్ క్లబ్ నియమ నిబంధనలకు లోబడి క్రీడాకారులను విద్యార్థులను చేర్పించవలసి ఉంటుందని ఆయన తెలిపారు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 9 0 0 0 752850 తో మాట్లాడి దరఖాస్తు చేసుకోగలరు చివరి తేదీ ఏప్రిల్ 18

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్.**






**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**
రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్, రామార%శీ%, గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో పాదయాత్ర నిర్వహిస్తూ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలియోల్ల స్వామి ఇంటిలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడం కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలను ఆదుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని, మోడీ ప్రభుత్వం పేదలపై మోపుతున్న భారాన్ని ఎండగట్టాలని తెలిపారు.

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ లు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్ పాలనలో విసుకు చెందుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని, అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూలగొట్టాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యేను ఎక్కడికక్కడ అడ్డుకుంటారన్నారు. దౌల్తాబాద్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లాలు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో నీలిరంగు జెండాను కింద పడవేసి అంబేద్కర్ ను అవమానించారన్నారు. వెంటనే ఎమ్మెల్యే పై చర్యలు తీసుకొని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. దుబ్బాకలో ప్రజలకు డబ్బులను పంపిణీ చేసి గెలిచిన ఎమ్మెల్యేకు ఏలాంటి విలువలు తెలియవన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి విజయ భాస్కర్ రెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు,గోపాల్, కిష్టారెడ్డి,రాజిరెడ్డి,వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, స్వామి,నాగులు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాపని నరేష్, ప్రశాంత్, ఇప్ప మల్లేశం, దుర్గ ప్రసాద్, చందు,సతీష్,ఆంజనేయులు, కొన్నింటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయాలి

**సిద్దిపేట టైమ్స్ తూప్రాన్ /మనోహరాబాద్ :-**
మే డే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. మనోహరబాద్ మండలం లోని ఇండస్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ లో యూనియన్ జనరల్ బాడీ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ రామాయంపేట లో నిర్వహించనున్న జిల్లా మహాసభ లను విజయవంతం చేయాలని కోరారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకోవాలని ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా మహాసభ లలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జిల్లామహా సభలను, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలేష్, తిరుపతి, రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీను, సుజాత,రాజు,గోవింద్ ,విద్యుత్ రంగం ప్రధాన కార్యదర్శి రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డును అందుకున్న ఉద్యమకారులు





**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, ఏప్రిల్ 15:** దళిత బహుజన ఉద్యమాలలో మమేకమై, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన ఇద్దరు ఉద్యమకారులలకు దళిత రత్న అవార్డు దక్కింది. నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, గణపురం గ్రామానికి చెందిన బొజ్జ యాదగిరి దళిత రత్న అవార్డులను అందుకున్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉత్సవాల సందర్భంగా వీరికి దళిత రత్న అవార్డును ప్రధానం చేశారు.

## - దండోరా ఉద్యమంతో...

నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ విద్యార్థి దశ నుంచి మొదలుకొని 24 సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమంలో పనిచేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎం ఎస్ ఎఫ్) లో క్రియాశీల కార్యకర్తగా తన ఉద్యమ ప్రస్థానం ప్రారంభించి ఎం ఎస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా దళిత, బహుజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఎం ఎ, బీ ఎడ్, ఎల్ ఎల్. బి. పూర్తిచేసిన లింగంపల్లి శ్రీనివాస్ మందకృష్ణ మాదిగ ప్రధాన అనుచరుడిగా దండోరా ఉద్యమంలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. దండోరా ఉద్యమం తో పాటు ఇతర సామాజిక ఉద్యమాలలో పాలుపంచుకుంటున్నారు. లింగంపల్లి శ్రీనివాస్ కృషిని గుర్తించిన బాబూ జగ్జీవన్ జీవన్ రామ్, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ 2025 సంవత్సరానికి దళిత రత్న అవార్డును ఇచ్చి సత్కరించింది. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లవర్గీకరణ పోరాటంలో పాల్గొన్న తన ఉద్యమ నేపథ్యానికి దళిత రత్న అవార్డు దక్కిందని చెప్పారు. తనను నిరంతరం ప్రోత్సహించిన మందకృష్ణ మాదిగ, అవార్డును అందించిన బాబు జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ, తన సామాజిక ఉద్యమానికి సహకరించిన వివిధ వర్గాల ప్రజాస్వామిక వాదులు, మీడియా పెద్దలు, తన ఉద్యమ భాగస్వాములు, ఉద్యమ సహచరులకు ధన్యవాదములు తెలిపారు. తనకు అవార్డు దక్కిన రోజే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జీవో విడుదల అవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మాదిగ, అణగారిన వర్గాల పక్షాన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత స్ఫూర్తితో పనిచేస్తానని తెలిపారు.

## - దళిత జన సమితి స్థాపించి..

నంగునూరు మండలం గణపురం గ్రామానికి చెందిన బొజ్జ యాదగిరి దళిత జన సమితి ఆధ్వర్యంలో దళితులు అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. దళిత జన సమితిని 2019లో స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా అన్న గారిని వర్గాల ప్రజల చైతన్యానికి కృషి చేస్తున్నారు. బొజ్జ యాదగిరి కార్యక్రమాలను గుర్తించిన బాబూ జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ 2025 సంవత్సరానికి దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా బొజ్జ యాదగిరి కి దళిత రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ దళిత రత్న అవార్డు తనకు మరింత బాధ్యత పెంచింది అని చెప్పారు. మరింత బాధ్యతతో, అంకిత భావంతో అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సమన్వయకర్త బొజ్జ రాకేష్, దళిత జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి గంగాధర్, రాష్ట్ర నాయకుడు ఎదునూరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల డబ్బులపై విచారణ చేపట్టాలి..

**- మెప్మా సిబ్బంది సాయి కృష్ణ. రమ్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి..**

**-మునిసిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలి అని వినతి పత్రం**

**- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్..**




**సిద్ధిపేట టైమ్స్, సిద్ధిపేట** మహిళ సంఘాల రుణాలకు చెందిన డబ్బులపై అధికారులు విచారణ చేపట్టాలనీ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలోని మునిసిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలకు అందజేసిన రుణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కమీషనర్ ఆశ్రిత్ కి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మహిళా సంఘం నుండి సభ్యులను తొలగించి ఫోర్జరీ కి పాల్పడిన మెప్మా సిబ్బంది సాయి కృష్ణ రమ్యాలపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది బ్యాంకు రుణాలను పావుల వడ్డీకి అందిస్తున్నారు అని అన్నారు. కానీ కొందరు బిఆర్ఎస్ నాయకుల మాటలు విని డబ్బులు కాల్ చేసి కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు అని ఆరోపించారు. మహిళా సంఘాల రుణాలను కాజేసేందుకు ప్రయత్నించిన సాయి కృష్ణ రమ్యాల వెనుక అసలు దొంగలను బయట పెట్టాలి అని అన్నారు. దీనిపై పోలీసులు సుమోటో కింద కేసు నమోదు చేసి ప్రభుత్వాన్ని బ్యాంకులను మోసం చేయాలని చూసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయని అన్నారు. సాయి కృష్ణ రమ్యాలు ఒక మహిళా సంఘం సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేశారా లేక ఇంతకుముందు కూడా అలాగే చేశారా అని మున్సిపల్ కమీషనర్ విచారణ చేపట్టాలి అని కోరారు. మహిళా సంఘాల రుణాల దోపిడి లో వెనుక దొంగలు ఎవరు ఉన్నారో వారందరి వివరాలను తెలపాలని అన్నారు. ఈ విషయాన్ని మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మదు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయసుద్దిన్, సజ్జు, విజయ్ డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ పాదయాత్ర




**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్** రాజ్యాంగ పరిరక్షణ కోసం పల్లె పల్లెకు కాంగ్రెస్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టమాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ అభియాన్ పాదయాత్ర మంగళ వారం దౌల్తాబాద్ మండలంలోని లింగరాజు పల్లి , శేర్ పల్లి -బందారం, ముబారస్ పూర్, హైమత్ నగర్ చేరుకుని, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి,ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నం చేస్తూ, రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేయడానికి, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల హక్కులను కాలరాస్తూన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కట్టుబడి ఉందని బీజేపీ ఆర్ఎస్ఎస్ కుట్రలను కొనసాగనివ్వమని హెచ్చరించారు. గాంధీ, అంబేద్కర్లు నింపిన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు.ప్రజల హక్కులు.. మరి ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటంతోపాటు రాజ్యాంగాన్ని రక్షించడమే లక్ష్యంగా చేసుకొని పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు పడాల రాములు, మండల కో ఆర్డినేటర్ కాషబోయిన భాస్కర్,ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, తదితరులు పాల్గొన్నారు.

# ."విద్యార్థులు సామాజిక స్పృహను కలిగి ఉండాలి

సిద్దిపేట టైమ్స్




**హుస్నాబాద్:** ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో నవ భారత్ హై స్కూల్లో ఈరోజు పేద విద్యార్థుల కోసం పాలీసెట్ ఉచిత బోధనా తరగతులు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగ మూర్తి హాజరై మాట్లాడుతూ .."విద్యార్థులు సామాజిక స్పృహను కలిగి ఉండాలన్నారు. ఏబీవీపీ కార్యకర్తలు ఆచరించే జ్ఞానం, శీలం,ఏకత నుండి ప్రతి విద్యార్థి ప్రేరణ పొందాలన్నారు. ఏబీవీపీ విద్యారంగ సమస్యలపై దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై ఆందోళనాత్మక కార్యక్రమాలు చేస్తూనే మరొక పక్క నిర్మాణాత్మక కార్యక్రమాలు కూడా చేస్తుందన్నారు. అందులో భాగంగానే రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత బోధనా తరగతులు, మహిళలకు ఆత్మ రక్షణ కోసం మెలుకువలు నేర్పించడానికి మిషన్ సాహసి , పర్యావరణ, పరిరక్షణకు SFD(STUDENTFOR DEVELOPMENT%) వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ఏబీవీపీ విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తుందన్నారు అదేవిధంగా అన్ని వర్గాల విద్యార్థుల కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు కులాలకు మతాలకు అతీతంగా ఏబీవీపీ విద్యార్థుల మధ్య ఐక్యత తీసుకురావడానికి పనిచేస్తుందన్నారు. కళాశాలలో విశ్వవిద్యాలయాల్లో తిష్ట వేసిన దేశ వ్యతిరేక శక్తులను తరిమికొట్టడానికి ప్రతి విద్యార్థి పని చేయాలన్నారు. కమ్యూనిస్టులు స్వీట్ కోటెడ్ పాయిజన్ లాంటివారన్నారు. కమ్యూనిస్టులు , సోషలిస్టులు రాజ్యాంగానికి ప్రధాన శత్రువులని అంబేద్కర్ గారు ఆనాడే చెప్పారన్నారు. ఉచిత బోధనా తరగతులు నిర్వహిస్తున్న హుస్నాబాద్ ఏబీవీపీ శాఖను వారు అభినందించారు. నిరుపేద విద్యార్థులు ఈ ఉచిత బోధనా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్, నగర సంయుక్త కార్యదర్శి చరణ్, నగర %ూఖీణ% కన్వీనర్ సంతోష్, నవ భారత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరెస్పొండెంట్ రవి మరియు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.5లక్షల విరాళం

**- ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి సహకరిస్తా**

**- ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన చక్రధర్ గౌడ్**



**సిద్దిపేట టైమ్స్, నంగునూరు ఏప్రిల్ 15:** నంగునూరు గౌడ సంఘం పెద్ద తాళ్లల్ల నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గాదగోని చక్రధర్ గౌడ్ రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండలం ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ విజ్ఞప్తి మేరకు చక్రధర్ గౌడ్ మంగళవారం పెద్ద తాళ్ళల్ల నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు, గౌడ సంఘం సభ్యులతో ఆలయ నిర్మాణం చర్చించారు. దేవాలయం నిర్మాణం పూర్తి కావడానికి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. చక్రధర్ గౌడ్ ను నంగునూరు గౌడ సంఘం సభ్యులు సన్మానించారు. నంగునూరు గౌడ సంఘం తరపున చక్రధర్ గౌడ్ కు, ఇందుకు సహకరించిన గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు తాళ్లపల్లి వీరయ్య గౌడ్, కోల సతీష్ గౌడ్, గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్, కోల అంజయ్య గౌడ్, కోల యాదగిరి గౌడ్, గౌడ సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యూత్ కూలీ @ 3వేలు...

**- రజతోత్సవ సభ కు కూలీ పని చేసిన యువత జన విభాగం..**

**- మిర్చీ బండి వద్ద కూలీ పని చేసిన బి ఆర్ ఎస్ యువత వారి కూలీ పనికి 3వేలు ఇచ్చిన మిర్చి బండి యజమాని..**





**సిద్దిపేట టైమ్స్, సిద్ధిపేట** బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు మేరకు సిద్దిపేట నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణం లో గౌరీ మిర్చి బండివద్ద ఈనెల 27వ తేదీన భారత రాష్ట్ర సమితి చలో వరంగల్ కేసీఆర్ భారీ బహిరంగ సభకు నిధి సేకరణలో భాగంగా ఈరోజు సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని గౌరీ మిర్చి బండి వద్ద సిద్దిపేట నియోజకవర్గం సంబంధించిన యువకుల ఆధ్వర్యంలో ఒక్కరోజు కూలీలుగా పనిచేయడం జరిగింది. ఇట్టి పనికి గాను గౌరీ బండి యజమాన్యం 3000 ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంకి మంచి స్పందన రావడం జరిగింది..ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మ రజినీకాంత్ రెడ్డి అదేవిధంగా పట్టణ అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పేర్క బాబు, ఆకుబత్తిని రాము, సామల సాయి ప్రేమ్, బెల్లంకొండ వెంకట్, కర్రోళ్ల సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.